ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు
విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను
* కనీస విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

96665 56646

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నిజామాబాద్
కామారెడ్డి



# పత్తా లేని రైతు భరోసా

-అప్పుల కుప్పలుగా రైతన్న బతుకులు

- రైతుల్ని కష్టాల్లో వదిలేసిన ప్రభుత్వం

-రైతు భరోసా నిధుల విడుదల చేయాలని రైతు సంఘాల డిమాండ్

**భిక్కనూరు, జనవరి 17 ( ప్రజా జ్యోతి)**

దేశానికి రైతే రాజు అన్న మాటకు విలువ లేకుండా రైతుల జీవితాలు. రైతే రాజు అన్న మాట నిజమైతే గ్రామీణ రైతు అప్పుల్లో పుట్టి, అప్పుల్లో పెరిగి, చివరికి అప్పుల్లోనే మరణిస్తున్నాడు. కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం రైతులకు సకాలంలో రైతు భరోసా రాకపోవడంతో, ప్రైవేటు వ్యక్తుల దగ్గర నుండి అప్పులు తీసుకొని అప్పులు కట్టలేక, పండించిన పంట సకాలంలో అమ్ముడు పోకపోవడంతో, ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతులని మోసం చేస్తూ, రైతుల కష్టాల్ని పట్టించుకోకపోవడంతో ఏమి దిక్కుతోచని స్థితిలో ఇప్పటికీ రైతన్న ఆత్మహత్యలు చేసుకోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. కావున ప్రభుత్వం తక్షణమే కళ్ళు తెరిచి రైతు భరోసా వెంటనే విడుదల చేసి, రైతును ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



కామారెడ్డి, ఎల్లారెడ్డి, బిచ్కుంద , బాన్సువాడ మున్సిపాలిటీ/కార్పొరేషన్ వార్డుల

# రిజర్వేషన్లు ఖరారు

- జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.



**కామారెడ్డి ప్రతినిధి 17.(ప్రజా జ్యోతి)**
కామారెడ్డి జిల్లా పరిధిలోని నాలుగు మున్సిపాలిటీ వార్డుల రిజర్వేషన్ ప్రక్రియను శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆశిష్ సాంగ్వాన్ లాటరీ పద్ధతిలో నిర్వహించారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం పూర్తి పారదర్శకత తో రిజర్వేషన్ ప్రక్రియను చేపట్టినట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులు , సంబంధిత అధికారుల సమక్షంలో

-మిగతా 2లో..

# బోడగుట్టపై అన్నపూర్ణ మాత జాత

## భక్తి, సంప్రదాయాల సమ్మేళనం

**నిజాంబాద్ రూరల్: జనవరి, 17 (ప్రజా జ్యోతి)**
మన భారతదేశం మునులు, యోగుల తపస్సులతో పుణ్యభూమిగా నిలిచింది. వారి జ్ఞానోపదేశాలే భారతీయ సంస్కృతికి ప్రతిబింబాలు. అలాంటి ఆధ్యాత్మిక పరంపరలో భాగంగా నిలిచినది బోడగుట్టపై కొలువైన శ్రీ అన్నపూర్ణ మాత ఆలయం.
సుమారు 200 సంవత్సరాల క్రితం ఒక మునీశ్వరుడు ఈ గుట్టపై తపస్సు చేస్తూ శివలింగంతో కూడిన ఆలయాన్ని నిర్మించి, శిఖరం లేకుండా అన్నపూర్ణ శంకరులను ప్రతిష్టించాడు. గుడికి పైభాగంలో శిఖరం లేకపోవడంతో దీనికి 'బోడగుట్ట' అనే పేరు స్థిరపడింది. ఇప్పటికీ అదే పేరుతో ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందింది.
1967--68 సంవత్సరాల్లో గుడిలింగాపురంలో సుకందర స్వామి తపస్సు చేయగా, అన్నపూర్ణ మాత కలలో దర్శనమిచ్చి బోడగుట్టపై ఉన్న ఆలయం గురించి తెలియజేసిందని చెబుతారు.
అనంతరం స్వామి భక్తులతో కలిసి గుట్టపైకి వెళ్లి శిథిలమైన ఆలయాన్ని గుర్తించి, రెండు శతాబ్దాల క్రితం సిద్ధయోగి తపస్సు చేసి అమ్మవారి అనుగ్రహంతో ఆలయం నిర్మించినట్లు గ్రహించారు.
1970లో సుకందర

-మిగతా 2లో..



నాగన్నమెట్ల బావి, పోచారం ప్రాజెక్టులను పర్యాటక కేంద్రానికి

# రూ.5 కోట్లు మంజూరు



ఎల్లారెడ్డి, జనవరి-17(ప్రజా జ్యోతి)
ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ నిరంతర కృషి ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం నాగన్న మెట్ల భవి పోచారం ప్రాజెక్ట్లను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధికి ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులకు జీవో జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ద్వారా

-మిగతా 2లో..

# సీఎం కప్ క్రీడాజ్యోతి ర్యాలీ

**ఇందల్వాయి, జనవరి 17,( ప్రజా జ్యోతి న్యూస్ ):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ – 2026 క్రీడల గురించి అవగాహన కల్పించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు టార్చ్ రిలే క్రీడాజ్యోతి ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ అనంతరావు తెలిపారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఇందల్వాయి టోల్ ప్లాజా నుండి క్రీడాజ్యోతి ర్యాలీని ప్రజా ప్రతినిధులు అధికారులు జండా ఊపి ర్యాలీని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడ నైపుణ్యాన్ని వెలికి తీసి క్రీడాకారులను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. సీఎం కప్ రెండో విడత క్రీడాజ్యోతి ర్యాలీ ని అత్యంత ఉత్సాహంగా సాగిందని తెలిపారు. ఈ ర్యాలీ టోల్ ప్లాజా నుండి ఎంపీడీవో కార్యాలయం వరకు వ్యాయామ ఉపాధ్యాయులు అధికారులు ప్రజాప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు ఉత్సహంగా పాల్గొని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో



తహసీల్దార్ అనంతరావు, ఎస్. ఐ జి. సందీప్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్, ఇందల్వాయి సర్పంచ్ లోకాని గంగామణి, గంగారాం, ఇందల్వాయి తాండ సర్పంచ్ సుదర్శన్,గన్నారం సర్పంచ్ శ్రీనివాస్,డొంకల్ సర్పంచ్ రోహిత్ గౌడ్,ఉప్ప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్,గోపి, శేఖర్, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బోడగుట్టపై అన్నపూర్ణ మాత జాతర

స్వామి సంకల్పంతో పెద్ద వాల్గోట్ గ్రామ పెద్దల సహకారంతో ఆలయ పునరుద్ధరణ ప్రారంభమైంది. ప్రతి సంవత్సరం పుష్య బహుళ చతుర్దశి, అమావాస్య రోజుల్లో అన్నపూర్ణ మాత జాతర నిర్వహించాలని, అమావాస్య రోజు అన్నదానం చేయాలని నిర్ణయించారు. ఆ ఏడాది పన్నెండు కిలోల బియ్యంతో అన్నదానం ప్రారంభమైన జాతర, నేడు దాదాపు పన్నెండు క్వింటాళ్ల బియ్యంతో అన్నదానం చేసే స్థాయికి ఎదిగింది.

పెద్ద వాల్గోట్, కొండూరు సహా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కులమత భేదాలు లేకుండా ఏకమై ఈ జాతరను నిర్వహిస్తున్నారు. పుష్య బహుళ చతుర్దశి రోజున పెద్ద వాల్గోట్ గ్రామంలో అమ్మవారి ఊరేగింపు నిర్వహించి, ఇంటింటా మంగళ హారతులతో స్వాగతం పలుకుతారు. నిజామాబాద్, ఆర్మూర్, భీంగల్, సిరికొండతో పాటు కరీంనగర్, జగిత్యాల జిల్లాల నుంచి వేలాది భక్తులు తరలివస్తారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపడం విశేషం.గుట్ట కింద రథం నుంచి ఆలయం వరకు రోడ్డు సౌకర్యం కల్పించడంతో వాహనాల ద్వారా చేరుకోవచ్చు. పై నుంచి కనువిందు చేసే ప్రకృతి రమణీయ దృశ్యాలు, పచ్చని పంటపొలాలు భక్తులను ఆకట్టుకుంటాయి. భక్తి, సేవ, ఐక్యతకు ప్రతీకగా నిలిచిన అన్నపూర్ణ మాత జాతర నిజామాబాద్ జిల్లాలో అతిపెద్ద జాతరగా విరాజిల్లుతోంది.

## కామారెడ్డి, ఎల్లారెడ్డి, బిచ్కుంద , బాన్సువాడ మున్సిపాలిటీ/కార్పొరేషన్ వార్డుల రిజర్వేషన్లు ఖరారు

లాటరీ ప్రక్రియ పూర్తయినట్లు స్పష్టం చేశారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలు,మార్గదర్శకాలకు అనుగుణంగా ఖరారు చేయబడ్డాయి. లాటరీ ద్వారా ఖరారైన రిజర్వేషన్ల పూర్తి వివరాలను ప్రభుత్వం రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కి నివేదించనున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు విక్టర్, మధుమోహన్, సంబంధిత మున్సిపల్ అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నాగన్నమెట్ల బావి, పోచారం ప్రాజెక్టులను పర్యాటక కేంద్రానికి రూ.5 కోట్లు మంజూరు

ఈ రూ.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. గతంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకి నాగన్న మెట్ల భవి, పోచారం ప్రాజెక్ట్‌లకు ఆహ్వానించి, ఈ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. అనంతరం శాసనసభ సమావేశాల్లో కూడా ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, పలు మార్లు కార్యాలయాలను సందర్శించి అధికారులతో సమావేశమై ఈ ప్రాంతాల ప్రాధాన్యతను, అభివృద్ధి అవకాశాలను వివరించారు. ఈ ప్రాజెక్టుల అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు, ఈ ప్రాంతంలో పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రభుత్వం రూ.5 కోట్ల నిధులను మంజూరు చేయడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ నిధులతో పర్యాటక మౌలిక వసతులు మెరుగుపడి, ప్రాంత ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

## ఎదురెదురుగా వస్తున్న రెండు ఆటోలు ఢీ.

**పలువురికి తీవ్ర గాయాలు.**

బోధన్ జనవరి 17 (ప్రజాజ్యోతి)
ఉదయం కూలీ పనుల నిమిత్తం నిజామాబాద్ పట్టణానికి బయలుదేరిన ఎడపల్లి మండలం దుబ్బ తండా గ్రామానికి చెందిన మహిళా కూలీలకు ప్రమాదం రూపంలో విషాదం ఎదురైంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.పని దొరుకుతుందన్న ఆశతో ఉదయం ఆటో రిక్షాలో నిజామాబాద్‌కు వెళ్లిన మహిళా కూలీలు, అక్కడ పనులు లభించకపోవడంతో తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో బోధన్ నిజామాబాద్ ప్రధాన రహదారిపై సారంగాపూర్ పెట్రోల్ పంపు సమీపంలో, బోధన్ వైపు నుంచి వేగంగా వస్తున్న మరో ఆటో రిక్షా ఎదురెదురుగా ఢీకొనడంతో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న దుబ్బ తండా గ్రామానికి చెందిన పలువురు మహిళా కూలీలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదం తీవ్రతకు రెండు ఆటో రిక్షాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. సంఘటన స్థలంలో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని ఆటోల నుంచి బయటకు తీసి ప్రాథమిక సహాయం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఆరవ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. అనంతరం గాయపడిన మహిళలను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాద ఘటన పేద కూలీల కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. రహదారిపై వేగ నియంత్రణ చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.



## కొనసంద్రం గ్రామం లో సీఎం కప్ ర్యాలీ



**కమ్మర్ పల్లి,జనవరి 18, ప్రజా జ్యోతి**
కమ్మర్‌పల్లి మండలము లోని కొనసంద్రం గ్రామం లో శనివారం రోజున 2025--26 సంవత్సరానికి సంబంధించి నిర్వహించనున్న సీఎం కప్ క్రీడా పోటీలను సర్పంచ్ బెజ్జోరా రాకేష్ ప్రారంభించరు. టార్చ్ ర్యాలీని హైస్కూల్ నుండి బస్ స్టాండ్ నిర్వహించారు. ప్రధాన వీధుల గుండా సాగుతూ గ్రామీణ యువతను క్రీడల వైపు ఆకర్షించింది.సీఎం కప్ పోటీల ద్వారా యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులను వెలికితీయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ర్యాలీలో ప్రజాప్రతినిధులు, అధికారులు,క్రీడాకారులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,పీడీలు, ఉపాధ్యాయులు,వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ఎదుట విద్యుత్ స్తంభం ఎక్కి వ్యక్తి హల్చల్.

**రెండు గంటలు నిలిచిన విద్యుత్ సరఫరా.**



**బోధన్ జనవరి 17(ప్రజాజ్యోతి)**
నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదుట శనివారం ఓ వ్యక్తి విద్యుత్ స్తంభం ఎక్కి హల్చల్ చేయడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ ఘటనతో మండల కేంద్రంలో సుమారు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. విద్యుత్ స్తంభం ఎక్కిన వ్యక్తిని ఎడపల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నాగభూషణంగా పోలీసులు గుర్తించారు. అతను స్తంభంపైకి ఎక్కి కిందికి దిగకుండా హడావుడి చేయడంతో అక్కడ పెద్ద సంఖ్యలో జనం గుమ్మిగూడారు. దీంతో పోలీస్ స్టేషన్ పరిసరాల్లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు, విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి వ్యక్తిని కిందికి దించేందుకు నానా తంటాలు పడ్డారు. సుదీర్ఘ ప్రయత్నాల అనంతరం అతడిని సురక్షితంగా కిందికి దించారు.

ఈ ఘటనపై పోలీసులు స్పందిస్తూ, నాగభూషణంపై అతని అత్తమామలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారని తెలిపారు. ఆ ఫిర్యాదును తప్పుదారి పట్టించాలనే ఉద్దేశంతోనే అతను ఈ విధంగా హల్చల్ చేశాడని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు

## సిరికొండలో లబ్ధిదారులకు జీరో బిల్ పత్రాల పంపిణీ

**నిజామాబాద్ రూరల్: జనవరి, 17 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం జీరో బిల్‌కు సంబంధించిన పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు నిర్వహించి, అర్హులైన వారికి పత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని తెలిపారు. జీరో బిల్ పథకం ద్వారా పేద కుటుంబాలకు విద్యుత్ భారం తగ్గుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్ గ్యామ శోభన్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ అసిఫ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు (జననేత) దేగం సాయన్న, పంచ భాస్కర్ రెడ్డి, వార్డు మెంబర్ కనగందుల మురళి, అన్సర్, సొప్పరి బాలయ్య, చాకలి ఆశన్న, కానపురం సంపత్, లైన్మెన్ జగన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# సీఐఎస్ఎఫ్ జవాన్‌కు లబనా సమాజ్ సన్మానం

### జనవరి 24,25 మహోత్సవానికి ప్రతి తాండ నుండి వందలాదిమంది నాందేడ్ కి తరలి రావాలి

**గాంధారి, జనవరి 17 (ప్రజాజ్యోతి)**

గాంధారి మండలానికి చెందిన దశరథ్ నాయక్ సర్పంచ్ కుమారుడు రవీందర్ సీఐఎస్ఎఫ్ జవాన్‌గా పోలీస్ ఉద్యోగం సాధించిన సందర్భంగా లబనా సమాజ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ విషయాన్ని లబనా సమాజ్ ప్రెసిడెంట్ తాన్ సింగ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ తాండాల్లోని యువకులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. దుబ్బ తాండ, చద్మల్ తాండలతో పాటు ఇతర గ్రామాల్లో ఉద్యోగాలు సాధించిన యువతకు కూడా సన్మానం చేస్తామని ప్రకటించారు. ఉద్యోగం సాధించిన వారి బాటలో నడుస్తూ లబనా సమాజం రాష్ట్ర స్థాయిలో మరింత ముందుకు రావాలని రాష్ట్ర లబనా ప్రెసిడెంట్ తాన్ సింగ్ నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బంతి లాల్, దశరథ్, ఉప సర్పంచ్ ఉదల్ సింగ్, గొల్లడి తాండ బర్యా, ధనరాజ్, వాసంత్రావు, దేవి సింగ్, ఇందల్ సింగ్ మాలి, సాయిమాల్ గోతి, గజరాజ్,



సాయిమాల్‌తో పాటు పలువురు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం హింద్ ది చాదర్ సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. గురుసాహెబ్ 350వ మహోత్సవాన్ని పురస్కరించుకొని జనవరి 24, 25 తేదీల్లో నాందేడ్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి ప్రతి తాండ నుంచీ వందలాది మంది తరలి వెళ్లి లబనా సమాజ ఐక్యతను చాటాలని నాయకులు పిలుపునిచ్చారు.

# తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 17. (ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పుట్టినరోజు సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం పార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ తాహెర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పేద ప్రజలకు అండగా నిలవడం, ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయడం తీన్మార్ మల్లన్న ఆలోచనలకు ప్రతీక అని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సామల వెంకటేశం.
జిల్లా రైతు విభాగ అధ్యక్షుడు సిగదపు సిద్ధన్న కార్యదర్శి జావేద్. ఎండీ ఫసియుద్దీన్ రవి తదితరులు పాల్గొన్నారు.



# ఆరెపల్లిలో సంక్రాంతి క్రీడా టోర్నమెంట్లు ముగింపు

**రాజంపేట జనవరి 17 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండలం ఆరెపల్లి తాండ--ఆరెపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని నిర్వహించిన గ్రామస్థాయి క్రికెట్, వాలీబాల్, కబడ్డీ టోర్నమెంట్లు శనివారం ఘనంగా ముగిశాయి. ఈ ముగింపు కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పట్లే రోజా కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. టోర్నమెంట్లలో విజయం సాధించిన జట్లకు మొదటి బహుమతిగా రూ. 3,000, రెండో బహుమతిగా రూ. 2,000 నగదు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆటల వల్ల శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం, సామాజిక నైపుణ్యాలు పెంపొందుతాయని అన్నారు. క్రీడలు కండరాల బలాన్ని పెంచి, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు రక్త ప్రసరణను మెరుగుపరచి ఒత్తిడిని తగ్గించి రోగనిరోధక శక్తిని పెంచుతాయని వివరించారు. అలాగే బృంద కృషితో కూడిన ఆటలు యువతలో నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, జట్టుగా పని చేసే నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో



ఆరెపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపిక

**రామారెడ్డి జనవరి 17 (ప్రజా జ్యోతి)**

రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు పోసానిపేట విద్యార్థినిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థిని పల్ల రుచిత ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నిర్వహించిన అండర్ అండర్14 ఖో ఖో టోర్నమెంట్ లో ఉత్తమ ప్రదర్శన కనబరచి, ఈ నెల 18వ తేదీ నుండి జనవరి 21వ తేదీ వరకు మహబూబ్ నగర్ జిల్లా నారాయణ పేట్ లో జరగనున్న రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నరేష్ రెడ్డి తెలిపారు. ఈ ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ , గ్రామ సర్పంచ్ సుద్దాల లింగం, ఉప సర్పంచ్ గంద్ర అంజయ్య, వీడిసి అధ్యక్షులు సాయిలు, ఉపాధ్యాయ బృందం, సీనియర్ క్రీడాకారులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ విద్యార్థినికి అభినందనలు తెలిపారు.



# వాహనాల తనిఖీ

### -ఎస్ఐ పి. రాజశేఖర్



**రామారెడ్డి జనవరి 17 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో వాహనాల తనిఖీని నిర్వహించిన స్థానిక ఎస్సై పి. రాజశేఖర్, వాహనదారులు వాహనానికి సంబంధించిన పేపర్లు సరిగా ఉండాలని, లైసెన్స్ కలిగి ఉండాలని, చిన్నపిల్లలు వాహనాలు నడపకూడదని, ప్రతి ఒక్కరు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, వాహనాలపై ఎలాంటి చలనాలు ఉండకుండా చూసుకోవాలని అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## గాంధారి ప్రభుత్వ హాస్పిటల్‌కి ఆకస్మిక తనిఖీ



**గాంధారి జనవరి 17 (ప్రజాజ్యోతి)**

డిసిహెచ్ఎస్ వైద్య విధాన పరిషత్ అధికారి డాక్టర్ విజయభాస్కర్ శుక్రవారం గాంధారి ప్రభుత్వ హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల కల్పనపై కృషి చేయాలన్నారు. పేషెంట్ రేషియోను పెంచి ఐపిఓపి సేవలను మెరుగుపరిచేందుకు, ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలంటూ సూపర్ఇండెంట్ సంగీత్ కుమార్‌కి సూచనలు ఇచ్చారు. ఈ తనిఖీలో డాక్టర్ ఇమ్రాన్, డాక్టర్ స్రవంతి (డెంటల్ వైద్యులు), డాక్టర్ నీలిమ (ఆయుష్ వైద్యులు), సుహాసిని (ఫార్మసిస్ట్), దివ్య (ల్యాబ్ టెక్నీషియన్), స్టాఫ్ నర్సులు వనిత, వినిత, మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు

### -ఎస్సై భార్గవ్ గౌడ్

**నాగిరెడ్డిపేట్,జనవరి17(ప్రజాజ్యోతి):**

గాలిపటాల దుకాణదారులు నిషేధిత చైనా మాంజా విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ భార్గవ్ గౌడ్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని గాలిపటాలు విక్రయించే దుకాణాల్లో చైనా మంజాలు ఉన్నాయో లేదో తనిఖీలు నిర్వహించి, దుకాణంలో ఉన్న పలు మాంజాలను ఆయన పరిశీలించారు. చైనా మాంజా విక్రయాలు,నిల్వ,వినియోగంపై కఠిన ఆంక్షలు విధించినట్లు తెలిపారు. చైనా మంజాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని దుకాణదారులను హెచ్చరించారు. పతంగి ఎగరేసేందుకు సాధారణ కాటన్ దారాలను మాత్రమే వాడాలని ఎస్సై సూచించారు.



# క్రీడల్లో గెలుపు, ఓటములు సహజం..

## సర్పంచ్: దర్మతేజ

**బాన్సువాడ ఆర్ సి జనవరి 17 (ప్రజా జ్యోతి)**

చనిపోయిన స్నేహితుని గుర్తించుకొని టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం.. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలుగజేస్తాయని, క్రికెట్ పోటీల్లో గెలుపు, ఓటములు సహజమని బీర్కూర్ గ్రామ సర్పంచ్ అరిగే ధర్మతేజ అన్నారు.. బీర్కూర్ లో గత పది రోజుల నుంచి అప్పిశెట్టి ప్రదీప్ పటేల్ స్మారక క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ కి చేరుకున్న సందర్భంగా శనివారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై గెలుపొందిన క్రీడాకారులకు ట్రోఫీలను అందజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చనిపోయిన స్నేహితుడికి గుర్తు ఉంచుకొని ఆయన జ్ఞాపకార్థం యువకులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం అని అన్నారు... క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో గెలుపొందిన ఎస్ఎస్ ట్రావెల్స్ బాన్సువాడ క్రీడాకారులకు ట్రోఫీని అందజేసి సర్పంచ్ అరిగే ధర్మతేజ 21,000 రూపాయల నగదును, అందజేశారు. రన్నర్ అప్ ట్రోఫీని గెలుపొందిన బీర్కూర్



క్రీడాకారులకు గ్రామ ఉపసర్పంచ్ పరమేశ్ పంతులు 11వేల రూపాయల నగదును అందజేశారు.. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పరమేశ్ పంతులు, ఎమ్మార్వో సవాయిసింగ్, ఎంపీడీవో శ్రీనిధి,ఎస్సై మహేందర్, టోర్నమెంట్ నిర్వహించిన ఆర్గనైజర్లు కుర్రి కృష్ణ, భవాని సింగ్, అవేష్, కొట్టం నాగు, తరుణ్, సంతోష్, యువకులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు..

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

## -ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా




**రామారెడ్డి జనవరి 17 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి సీఎం కప్ టార్చ్ ర్యాలీ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. క్రీడల్లో పాల్గొనడం వలన మానసిక, శారీరక, ఉల్లాసాన్ని పొందుతారని పేర్కొన్నారు. ఈనెల 28 నుంచి 31 వరకు మండల స్థాయిలో క్రీడలు నిర్వహించి ప్రతిభ చాటిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, విద్యార్థులు, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**ఎల్లారెడ్డి, జనవరి-17(ప్రజా జ్యోతి):**

ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని శనివారం సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే మదన్ మోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గానికి సంబంధించిన పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రికి వినతిపత్రాలు సమర్పించారు. కాళేశ్వరం 22 ప్యాకేజీ కింద నాలుగు రిజర్వాయర్ల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని వినతిపత్రం అందజేశారు. అలాగే పాఠశాలల మౌలిక వసతుల అభివృద్ధి కోసం (బాలురు, బాలికల కోసం మరుగుదొడ్లు, అదనపు తరగతి గదుల నిర్మాణం, ప్రహరీ గోడలు, వంటశాల పెద్ద నిర్మాణం) నిధులు మంజూరు చేయాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతమైన కేకేవై రోడ్డుపై హై లెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి, గాంధారి, తాడ్వాయి మినీ స్టేడియం నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి ప్రజలు, రైతుల తరపున పోచారం ప్రాజెక్ట్, నాగన్న మెట్ల భవి పర్యాటక ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు, నాగిరెడ్డిపేట మండలం మాల్తుమ్మెద గ్రామశివారులో రూ.15 కోట్ల వ్యయంతో వేలు మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో గోదాంనిర్మాణానికి నిధులు మంజూరు చేసినందుకు, నిజాంసాగర్ బ్యాక్ వాటర్స్ ఫోర్‌షోర్ అడవుల



క్లియరెన్స్‌కు రూ.2 కోట్ల నిధులు మంజూరు చేసినందుకు, నాగిరెడ్డిపేట తాండూర్ లోని త్రిలింగ రామేశ్వర స్వామి ఆలయ పునరుద్ధరణకు రూ.77 లక్షల నిధులు మంజూరు చేసినందుకుముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. శాసనసభ్యులు సమర్పించిన అన్ని వినతిపత్రాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, ఎల్లారెడ్డి నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

# మద్యం వద్దు మైదానం ముద్దు



**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 17**

బీబీపేట మండలంలోని యాడవరం గ్రామంలో సీఎం కప్ 2 పురస్కరించుకొని గ్రామంలోని బస్టాండ్ నుండి ప్రధాన వీధుల గుండా మద్యం వద్దు మైదానం ముద్దు అనే నినాదాలతో కొనసాగించారు. అనంతరం బురుజు ఆవరణలో మానవహారం గా నిలబడి మద్యం వద్దు మైదానమే ముద్దు అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీబీపేట ఎస్ ఐ కొండా విజయ్ మాట్లాడుతూ యువత క్రీడల వైపు ఆసక్తి చూస్తే మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంతో పాటు శారీరకంగా మానసికంగా బలపడతారని తెలిపారు. సీఎం కప్ వంటి పోటీలు గ్రామీణ యువతలో ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతగానో దోహదపడతాయని ప్రతి యువకుడు కనీసం ఒక క్రీడలో పాల్గొనాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో బీబీపేట ఎస్సై కొండా విజయ్, గ్రామ సర్పంచ్ గొబ్బూరి సుధారాణి బాపురెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరావు, మరియు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేవస్థానంలో భక్తులకు నీటి సౌకర్యం కల్పించిన సర్పంచ్

**కామారెడ్డి ప్రతినిధి జనవరి 17. (ప్రజాజ్యోతి)**

మాచారెడ్డి మండలం గజ్యా నాయక్ తండ చౌరస్తావీర హనుమాన్ వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యాలు కల్పించే దిశగా సర్పంచ్ రావుల వినోద్ ప్రభాకర్ కీలక చర్యలు చేపట్టారు. శనివారం ఆలయంలో బోర్ నుంచి వాటర్ ట్యాంక్‌కు నీటిని సరఫరా చేసే ఏర్పాట్లను ప్రారంభించారు. అలాగే భక్తులు కడుగుకోవడానికి ఉపయోగపడేలా ఐదు నల్లాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రాజమౌళి గుప్త ఉప సర్పంచ్ బిక్షపతి, ఆలయ డైరెక్టర్లు, గ్రామ పాలకవర్గ సభ్యులు హాజరయ్యారు. కార్యక్రమంలోకాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బన్సీ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అలీ ఖాన్, పాల్గొన్నారు. ఈఓ ప్రభు కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# కరాటేలో రాష్ట్ర స్థాయిలో బంగారు పతకం

## డాకూరి నిక్షిత

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 17**

బీబీపేట మండలంలోని జనగామ గ్రామానికి చెందిన డాకురి నిక్షిత ( ఐ/ం డాకురి సురేష్, డాకూరి దేవలక్ష్మి ) రాష్ట్రస్థాయిలో జరిగిన తెలంగాణ స్టేట్ సెలక్షన్స్ లో బంగారు పతకం సాధించి , ఏప్రిల్ నెలలో ముంబైలో జరగబోయే నేషనల్ లెవెల్ కి ఎంపిక అవ్వడం జరిగింది. అలాగే బంగారు పతకాలు సాధించిన విద్యార్థులందరికీ గ్రాండ్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించగా జనగామ గ్రామం పేరు నిలబెట్టేలా డాకూరి నిక్షిత అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి గ్రాండ్ ఛాంపియన్షిప్ సొంతం చేసుకోవడం జరిగింది. గత 4 సంవత్సరాల కిందట కరాటే నేర్చుకోవడం ప్రారంభించి , నేడు అందరూ అభినందించేలా జనగామ గ్రామం పేరు అందరికీ చాటి చెప్పేలా, ఆడపిల్లలు ఎక్కడ కూడా వెనుకంజలో లేరని నిరూపించింది. కరాటే లో రాష్ట్రస్థాయిలో బంగారు పతకం సాధించిన డాకూరి నిక్షిత కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.




# ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు.

**నాగిరెడ్డిపేట్, జనవరి17(ప్రజాజ్యోతి):**

రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో పోలీసుల ఆధ్వర్యంలో శనివారం ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారికి నగదును బహుమతిగా స్థానిక ఎస్సై భార్గవ్ గౌడ్ అందజేశారు. మొదటి బహుమతిగా బెస్త నవనీత రూ.1200/-,రెండవ బహుమతిని ఆదర్శ పాఠశాలలోని 10వ తరగతి గ్రూప్ మరియు ప్రేమలత కు విడివిడిగా రూ.700 /-,మూడవ బహుమతిని జిల్లా 10వ తరగతి ఉమా మహేశ్వరి రూ.600/- అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,మహిళలు విద్యార్థులు పాల్గొన్నారు



# బీబీపేటలో సీఎం కప్ 2 ర్యాలీ

**బీబీపేట్ మండల్ ప్రజా జ్యోతి జనవరి 17**

బీబీపేట మండల కేంద్రంలో సీఎం కప్ రెండవ ఎడిషన్‌ను పురస్కరించుకుని శనివారం ఘనంగా ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ నుండి ప్రధాన వీధుల గుండా ఈ ర్యాలీనీ కొనసాగించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీలను రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో గత సంవత్సరం నుంచి సీఎం కప్ పోటీలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలిపారు. క్రీడల ద్వారా యువతలో ఆరోగ్యకరమైన పోటీ తత్వం, మరియు శారీరక దృఢత్వం పెరుగుతాయని తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు జెండాలు ఊపుతూ, ఉత్సాహభరితంగా నినాదాలు చేస్తూ క్రీడల ప్రాధాన్యతను చాటి చెప్పారు. ఈ సందర్భంగా బీబీపేట ఎస్ ఐ కొండా విజయ్ మాట్లాడుతూ, యువత క్రీడల వైపు మళ్లితే మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంతో పాటు శారీరకంగా, మానసికంగా బలపడతారని అన్నారు. సీఎం కప్ వంటి పోటీలు గ్రామీణ యువతలో ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతగానో దోహదపడతాయని, ప్రతి యువకుడు కనీసం ఒక క్రీడలో పాల్గొనాలన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి పూర్ణ చంద్రోదయ కుమార్, తహసీల్దార్ గంగా




సాగర్, ఎంపిఓ అబ్బా గౌడ్, ఎస్ ఐ కొండా విజయ్, గ్రామ సర్పంచ్ ఎదుల్ల సాద్విక సాయి, సెక్రెటరీ రమేష్ కుమార్, మరియు వివిధ శాఖల అధికారులు, వార్డు సభ్యులు, గ్రామాల అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాజంపేటలో సీఎం కప్--2 ర్యాలీ




**రాజంపేట జనవరి 17 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో సీఎం కప్ రెండవ ఎడిషన్‌ను పురస్కరించుకుని శనివారం ఘనంగా ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ప్రధాన చౌరస్తా వరకు ఈ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ. బాలకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు ప్రోత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో గత సంవత్సరం నుంచి సీఎం కప్ పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తున్నదని తెలిపారు. క్రీడల ద్వారా యువతలో ఆరోగ్యకరమైన పోటీ తత్వం, శారీరక దృఢత్వం పెరుగుతాయని అన్నారు. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు జెండాలు ఊపుతూ, ఉత్సాహభరిత నినాదాలు చేస్తూ క్రీడల ప్రాధాన్యతను చాటారు. ఈ సందర్భంగా రాజంపేట గ్రామ సర్పంచ్ దుబ్బని శ్రీకాంత్ మాట్లాడుతూ, యువత క్రీడల వైపు మళ్లితే మత్తు పదార్థాలకు దూరంగా ఉండటంతో పాటు శారీరకంగా, మానసికంగా బలపడతారని అన్నారు. సీఎం కప్ వంటి పోటీలు గ్రామీణ యువతలో




ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతగానో దోహదపడతాయని, ప్రతి యువకుడు కనీసం ఒక క్రీడలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె. జానకి, ఎంఈఓ కె. పూర్ణచందర్ రావు, ఫిజికల్ డైరెక్టర్లు స్వామిగౌడ్, బాలయ్య, బి. అరుణ, పి. అరుణ, శ్రావంతి, సంతోష్, హెచ్ఎంలు ఈశ్వరయ్య, భిక్షపతి, విజయలక్ష్మి, శ్రీవేణి, సంతోష్ కుమార్, నడిమి తాండ గ్రామ సర్పంచ్ రాజు, పెద్దాయిపల్లి గ్రామ సర్పంచ్ కామిశెట్టి నరేష్, సిబ్బంది జనార్ధన్ రెడ్డి, అనంత్, ప్రవీణ్, శ్రుతి, భాస్కర్, రాజు, సాయిలు, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మాఘమ అమావాస్యకు ఏర్పాట్లు పూర్తి

**రామారెడ్డి జనవరి 17 (ప్రజా జ్యోతి)**



రామారెడ్డి మండల కేంద్రంమద్దికుంట గ్రామంలో ఉన్న అతి పురాతన శివాలయం, ఇది అటవీ ప్రాంతంలో ఉంది. గ్రామానికి సుమారు 2.5 కి.మీ దూరంలో ఉంటుంది. ఈ ఆలయం సహజ సిద్ధమైన బుగ్గ (నీటి బుగ్గ) శివలింగానికి ప్రసిద్ధి చెందింది. దీనిని సందర్శించడం ద్వారా భక్తులు ఆధ్యాత్మిక అనుభూతిని పొందుతారు. ఇక్కడ మహాశివరాత్రి, కార్తీక మాసం, శ్రీరామనవమి వంటి పర్వదినాల్లో ప్రత్యేక పూజలు జరుగుతాయి. భక్తులకు ఆలయ కమిటీ సౌకర్యాలు కల్పిస్తుంది. ప్రతి సంవత్సరం మాగమ అమావాస్య సందర్భంగా ఇక్కడ నిర్వహించే జాతరకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది భక్తులు తరలివస్తారు. ఈ జాతరను పురస్కరించుకొని పరిసర ప్రాంతాలను శుభ్రపరచి ప్రత్యేక పూజలు, అలంకరణ, భక్తులకు ఇబ్బంది కలవకుండా మొక్కులు చెల్లించుకునే విధంగా ఆలయ కమిటీ అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేతను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకుడు



**ఎల్లారెడ్డి, జనవరి- 17 (ప్రజా జ్యోతి)**

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కత్తి పద్మారావు కంటి శస్త్ర చికిత్స చేయించుకొని వచ్చిన సందర్భంగా ఎల్లారెడ్డి పట్టణ బారాస అధ్యక్షుడు ఆదిమూలం సతీష్ కుమార్ శనివారం పరామర్శించారు. పద్మారావు ఇంటికి స్వయంగా వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే త్వరగా కోలుకొని ప్రజాసేవలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు.

## సమన్వయంతో పని చేయాలి

### -ఎంపీడీవో నాగేశ్వర్ గుప్తా

**రామారెడ్డి జనవరి 17 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో శనివారం మండల కేంద్రంలోని నూతనంగా కొలువుదీరిన సర్పంచ్ లకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనంగా కొలువుదీరిన సర్పంచ్ లు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ తమ గ్రామాల అభివృద్ధి దృశ్య అందరూ కలిసికట్టుగా పనిచేస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని, కలిసి ఉంటే కలదు సుఖం అన్నట్లుగా భేదాభిప్రాయాలకు తావు లేకుండా ప్రతి ఒక్క సర్పంచ్, సెక్రటరీ గ్రామాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రేమ స్వభావంతో పనిచేయాలని తెలిపారు.



## నూతన పాలకవర్గానికి సన్మానం

**రామారెడ్డి జనవరి 17 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి మండలంలో గల గొల్లపల్లి అంగన్వాడి టీచర్ జ్యోతి నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి శనివారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది. సర్పంచ్ కిషన్ యాదవ్, యాదవ్ ఉప సర్పంచ్ మధుసూదన్, సభ్యులు మర్రి ప్రభాకర్, రెడ్డి మల్లేష్, జిర్ల సవిత రాజేశ్వర్, గొల్ల నవీన్, అట్కెల లక్ష్మి నారాయణ, సెక్రెటరీ జనార్ధన్, లకు సన్మానం చేయడం జరిగింది. తదుపరి పాలకవర్గం నుండి మహేశ్వరి, అంగన్వాడీ టీచర్ జ్యోతి, ఆశ వర్కర్ లక్ష్మి, లకు సన్మానం చేయడం జరిగింది.



## మొహమ్మద్ మంజూర్‌కు పదోన్నతి

**రాజంపేట, జనవరి 17 (ప్రజాజ్యోతి)**



రాజంపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య విస్తరణ అధికారిగా విధులు నిర్వహించిన మొహమ్మద్ మంజూర్‌కు పదోన్నతి లభించింది. ఆయనను ఉన్నత హోదా గల బహుళ బాధ్యతల ఆరోగ్య విస్తరణ అధికారిగా పదోన్నతి చేస్తూ రాష్ట్ర ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయనను కామారెడ్డి జిల్లా అన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నియమించారు. గత నాలుగు సంవత్సరాలుగా రాజంపేట మండలంలో పర్యవేక్షకుడిగా సమర్థవంతంగా విధులు నిర్వహించిన మంజూర్, ఎలాంటి అభ్యంతరాలు లేకుండా బాధ్యతాయుత సేవలు అందించారని సహచరులు తెలిపారు. గురువారం మధ్యాహ్నం రాజంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి విముక్తి ఆయన, శుక్రవారం ఉదయం అన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయన పదోన్నతిపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# నాగపూర్‌లో పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదల నివారణకు అవగాహన కార్యక్రమం







**కమ్మర్ పల్లి జనవరి 17,ప్రజా జ్యోతి.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా శనివారం కమ్మర్ పల్లి మండలం నాగపూర్ గ్రామంలో రోడ్డు భద్రతపై భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కమ్మర్‌పల్లి ఎస్సై జి. అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని సూచించారు. హెల్మెట్ ధారణ: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఇది ప్రమాద సమయంలో ప్రాణరక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. అజాగ్రత్త వద్దని,మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అతివేగం ప్రమాదకరమని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని కోరరు. చైర్మన్ పాలేపు నర్సయ్య ఇతర నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యం నెరవేరాలంటే ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ట్రాఫిక్ నియమాలను పాటించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామంలో భద్రతా ప్రమాణాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ అశోక్,కార్యదర్శి సంధ్య ఉప సర్పంచ్ శశి ధర్, వీడీసీ అశోక్ లు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కోకో పోటీలకు కొండాపూర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎంపిక



**నిజామాబాద్ రూరల్: జనవరి, 17 (ప్రజా జ్యోతి)**

సిరికొండ మండలం కొండాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన మాలవత్ రామ్ చరణ్ రాష్ట్రస్థాయి కోకో పోటీలకు ఎంపికైనట్లు పీడీ శ్రీనివాస్ తెలిపారు. జనవరి 6న జిల్లాలో నిర్వహించిన కోకో టోర్నమెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రామ్ చరణ్, ఈ నెల 18, 19, 20 తేదీల్లో మహబూబ్‌నగర్ జిల్లా నారాయణపేటలో జరగనున్న 35వ రాష్ట్రస్థాయి కోకో పోటీలలో ఉమ్మడి జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లాల్ సింగ్, పీఆర్‌టీయూ అధ్యక్షుడు మధురం నరహరి, వీడీసీ కమిటీ సభ్యులు విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉప్లూర్ లో సిఎం కప్ ర్యాలీ

**కమ్మర్ పల్లి జనవరి 17,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండలం ఉప్లూర్ గ్రామంలో శనివారం ఉదయం సీఎం కప్ క్రీడలను గ్రామ సర్పంచ్ ఏనుగందుల శైలేందర్ ఘనంగా ప్రారంభించడం జరిగింది, ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి ర్యాలీ తీయడం జరిగింది, ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ రాజన్న ,ఉపాధ్యాయులు దేవన్న,కిషన్ ,రవీందర్,పిడి గోపాల్, వార్డ్ మెంబెర్ల సాదుల్లా, అవారి సురేష్,గ్రామ కమిటీ సభ్యులు బద్దం కిష్టారెడ్డి,సుంకరి విజయ్ ,గ్రామ ప్రజలు సమ గంగ రెడ్డి,నందగిరి దాయనంద్,పసుపుల చిన్న గంగారాం,డాకురి లక్ష్మణ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## కోనాపూర్ గ్రామంలో వాలీబాల్ టోర్నమెంట్లు



**కమ్మర్ పల్లి జనవరి 17,ప్రజా జ్యోతి.**

కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సర్పంచ్ రిక్కల అరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్లు ఘనంగా నిర్వహించారు. ఈ టోర్నమెంట్లలో మొత్తం పది జట్లు పాల్గొనగా, ఉత్కంఠభరితమైన పోటీల అనంతరం నల్ల గంగాధర్ జట్టు విజేతగా నిలిచి ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది. రాజేశ్వర్ రెడ్డి జట్టు రన్నర్‌గా నిలిచింది. టోర్నమెంట్ల ముగింపు సందర్భంగా సర్పంచ్ రిక్కల అరుణ్ రెడ్డి మాట్లాడుతూ, గెలుపొందిన విజేతలకు 26 జనవరి రోజున బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కోనాపూర్ లో సీఎం కప్ ర్యాలీ:

**కమ్మర్ పల్లి జనవరి 17,ప్రజా జ్యోతి**

కమ్మర్పల్లి మండలం కోనాపూర్ లో సీఎం కప్ ర్యాలీ లో సర్పంచ్ రిక్కల అరుణ్ రెడ్డి,ప్రారంభిచ్చారు. ఉప సర్పంచ్ మోర్తాడు ఉదయ్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, ఉపాధ్యాయులు ధర్మేందర్, భాస్కర్ అరవింద్, రామకృష్ణ, గీత హైమావతి, పంచాయతీ కార్యదర్శి నవీన్, గ్రామ క్రీడాకారులు, విద్యార్థులు , యువకులు పాల్గొన్నారు



## భూ భారతి సమస్యలకు తక్షణ పరిష్కారం



**రాజంపేట జనవరి 17 (ప్రజాజ్యోతి)**

భూ భారతి సంబంధిత సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని రాజంపేట మండల తహసీల్దార్ కె. జానకి వెల్లడించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి భూ భారతి ద్వారా వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా పరిశీలించి తక్షణమే పరిష్కారం చేస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, దరఖాస్తులకు సంబంధించిన భూసంబంధిత రికార్డులను సమగ్రంగా పరిశీలించి, వాటి ఆధారంగా సమస్యలను పరిష్కరిస్తున్నామని చెప్పారు. సాధా బైనామ దరఖాస్తులు కూడా రికార్డులకు అనుగుణంగా ఉంటే, సంబంధిత గ్రామ జీపీవోల ద్వారా ఎంక్వయిరీ చేయించి అర్హులైన వారికి న్యాయం చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న భూ భారతి కార్యక్రమం ద్వారా భూములకు సంబంధించిన సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, రైతులు మరియు భూ యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ శృతి, ఆర్ఐ లక్ష్మణ్, జీపీవోలు రాజు, సతీష్, నవీన్, రెవెన్యూ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

### నిరుపేదల ప్రాణాలకు ఆసరా బిజెపి ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి



**ధర్పల్లి: జనవరి/ ( ప్రజా జ్యోతి)**

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా బిజెపి అధ్యక్షులు దినేష్ కులాచారి ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షుడు. మైపాల్ యాదవ్‌ధర్పల్లి గ్రామ వంగారి శ్రీనివాస్ అనారోగ్యంతో చికిత్స పొందిన శ్రీనివాస్ కు 39వేల సి రిలీఫ్ ఫండ్ చెక్కును దినేష్ కులచారి, పైడి రాజేష్ రెడ్డి సహకారంతో ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ధర్పల్లి మండల బిజెపి అధ్యక్షులు జీర్రా మైపాల్, బీజేవైఎం అధ్యక్షులు రాజశేఖర్, తెడ్డు శంకర్ భూత్ అధ్యక్షులు, రాజశేఖర్, బూత్ అధ్యక్షులు, అచ్యుత్ రాజ్ , నితిన్ పాల్గొన్నారు

## నాగపూర్ లో సీఎం కప్ టార్చ్ ర్యాలీ.

**కమ్మర్ పల్లి జనవరి 17,ప్రజా జ్యోతి.**

కమ్మర్ పల్లి మండలం నాగపూర్ గ్రామ సచివాలయం ఆవరణలో శనివారం ఉదయం 10 గంటలకు సీఎం కప్ టార్చ్ ర్యాలీని సర్పంచ్ అశోక్, ఎస్ ఐ అనిల్ రెడ్డీ ప్రారంభించ్చారు, ఈ ర్యాలీని స్కూల్ వరకు నిర్వహించడం జరిగింది ఈనెల 17 నుంచి 22 వరకు గ్రామస్థాయి క్రీడలను నిర్వహిస్తారు ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సంధ్య, మార్కెట్ కమిటీ చెర్మన్ పాలేపు నర్సయ్య ఉప సర్పంచ్ శశి ధర్, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు అశోక్, ప్రధాన ఉపాధ్యాయులు సాయన్న, కిషన్, పి డి నాగభూషణం వార్డు మెంబర్స్, మహిళలు, యువజన సంఘాలు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు



# న్యావనంది గ్రామానికి ఫ్రీజర్ బహూకరణ

## దేవి రెడ్డి నాగేష్ సేవాభావం

నిజామాబాద్ రూరల్: జనవరి, 17 (ప్రజా జ్యోతి)
సిరికొండ మండలంలోని న్యావనంది గ్రామానికి చెందిన దేవి రెడ్డి నాగేష్ గ్రామానికి శవపేటిక ఫ్రీజర్‌ను బహూకరించారు. తన నాయనమ్మ దేవి రెడ్డి సత్తవ్వ మరణ సమయంలో శవపేటిక ఫ్రీజర్‌ను ఇతర గ్రామాల నుంచి తెచ్చుకోవాల్సిన ఇబ్బందులను అనుభవించిన నాగేష్, గ్రామ అవసరాన్ని గుర్తించి నాయనమ్మ సత్తవ్వ, తల్లి దేవి రెడ్డి పద్మ, చెల్లెలు కీర్తిశేషుల జ్ఞాపకార్థం ఈ ఫ్రీజర్‌ను బహుకరించినట్లు తెలిపారు.
ఈ సందర్భంగా మామిడి కింది మహిపాల్ మాట్లాడుతూ.. గ్రామంలో ఎవరు మరణించినా శవపేటిక ఫ్రీజర్ కోసం ప్రక్క గ్రామాలపై ఆధారపడాల్సి వస్తోందని తెలిపారు. మానవతా దృక్పథంతో ఆలోచించి గ్రామానికి శవపేటిక ఫ్రీజర్‌ను బహూకరించిన దేవి రెడ్డి నాగేష్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి కింది దీపా నరేందర్, గ్రామ అభివృద్ధి పెద్దలు మామిడి కింది నరేందర్, సూర నరేష్, గాండ్ల శ్రీను, నాయకులు కమ్మర్పల్లి ఏఎంసీ డైరెక్టర్ ముత్తేన్న, ముస్కిల్ నరేందర్, నెల్ల గంగాదాస్,



బెజ్జోర రవి, పుల్లారి లింబాద్రి, రమేష్ రెడ్డి, రాజేశ్వర్ (నర్సింగ్‌పల్లి), కొండాపురం శ్రీను, లక్ష్మీనారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొండాపూర్ మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆర్థిక సాయం

**నిజామాబాద్ రూరల్: జనవరి, 17 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డా. ఆర్. భూపతి రెడ్డి ఆదేశాల మేరకు సిరికొండ మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన దండుగల రవి నాలుగు రోజుల క్రితం మరణించిన విషయం తెలుసుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి వెలమ భాస్కర్ రెడ్డి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి భరోసా కల్పిస్తూ రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు.
అలాగే మృతుని కుటుంబ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, ఎన్నారై పాలసీ కింద రావలసిన రూ.5 లక్షల పరిహారం మంజూరు చేయడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు కూడా మంజూరు చేస్తామని భరోసా ఇచ్చినట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ సర్పంచ్ నీరేటి మానస శ్రీధర్, ఉప సర్పంచ్ రాజేశ్వర్ గౌడ్, సర్పంచ్ తండా సర్పంచ్ మలవత్ శోభాజీవన్, గోప్య తండా సర్పంచ్ భూక్య సంతోష్, సర్పంచ్ మోజిరాం, గడ్కోల్ ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కిషోర్ గౌడ్, సీనియర్ నాయకుడు ఎల్లయ్య, గౌస్, గ్రామ శాఖ అధ్యక్షులు నల్ల బుచ్చన్న, బాలరాజు, మునీర్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు దేగావత్ మోహన్, భానుచందర్ రెడ్డి,



జై భాస్కర్, పాప గంగారెడ్డి, మంగ్య, రహీమ్, ఇసాక్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్ద వాల్గోట్‌లో భక్తిశ్రద్ధలతో అన్నపూర్ణ దేవి ఊరేగింపు

**నిజామాబాద్ రూరల్: జనవరి, 17 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామంలో ఈరోజు శ్రీ అన్నపూర్ణ దేవి ఊరేగింపును భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగరావు, ఉప సర్పంచ్ తలకట్ల రాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలతో కార్యక్రమం ప్రారంభమై, అనంతరం అమ్మవారి ఊరేగింపు గ్రామ ప్రధాన వీధుల గుండా కొనసాగింది. మహిళలు మంగళ హారతులు, పూజలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకోగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక నైవేద్యాలు సమర్పించారు. గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు సమైక్యంగా పాల్గొనడంతో గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమం సజావుగా సాగేందుకు గ్రామ కమిటీ సభ్యులు, వాలంటీర్లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.
ఈ సందర్భంగా భక్తులు అన్నపూర్ణ దేవి కృపతో గ్రామంలో సుఖశాంతులు, సమృద్ధి, పంటల పుష్కలత కలగాలని ప్రార్థించారు. ఇలాంటి సంప్రదాయ కార్యక్రమాలు గ్రామ ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని సర్పంచ్ పిట్ల



వనిత నరసింహారావు, ఉప సర్పంచ్ తలకట్ల రాములు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి కొండూరు సర్పంచ్ నర్మల లత భాస్కర్ రెడ్డి, సర్పల్లి తాండ సర్పంచ్ మాలవత్ చందర్ నాయక్, వాల్గోట్ గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ ప్రజలు, కొండూర్ గ్రామ అభివృద్ధి కమిటీ, గ్రామ ప్రజలు, వివిధ యూత్ సభ్యులు సమస్త భక్తజనం పాల్గొని వారి సాయి శక్తుల అమ్మవారి సేవలో పాల్గొంటారు.

## కీర్తి శేషులు ప్రమోద్ కుమార్ స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంట్

### -పోలీస్ కమిషనర్ వెల్లడి

**నిజామాబాద్ రూరల్: జనవరి, 17 (ప్రజా జ్యోతి)**
నిజామాబాద్ పోలీస్ శాఖలో విధులు నిర్వహించిన కీర్తి శేషులు ప్రమోద్ కుమార్ (పీసీ--1924) అక్టోబర్ 17న మరణించిన నేపథ్యంలో, ఆయన జ్ఞాపకార్థంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్మారక ఫుట్‌బాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ వెల్లడించారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించనున్న ఈ టోర్నమెంట్ ఈ నెల 18, 19 తేదీలలో ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీస్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్‌లో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ సహకారంతో జరుగుతుంది. ఈ పోటీల్లో పురుషుల విభాగంలో 6 జట్లు, మహిళల విభాగంలో 6 జట్లు పాల్గొననున్నాయి. టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ హాజరై ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో యువ క్రీడాకారులు, జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొననున్నారు.




## వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలి.

### సర్పంచ్ యోగేష్.



**రెంజల్, జనవరి 17(ప్రజాజ్యోతి ):.**
రెంజల్ మండలంలోని నీల గ్రామ సర్పంచ్ యోగేష్ గ్రామంలో గల వైద్య సిబ్బందితోశనివారం రోజున సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని అలాగే వైద్యం కోసం వచ్చిన గ్రామ ప్రజలతో మర్యాదపూర్వకంగా మెలగాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం గ్రామ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామ ప్రజలు, గర్భిణి స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే వైద్యం చేయించుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యన్ని అందిస్తున్నారని ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు,వార్డ్ మెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మెండోరాలో సీఎం కప్ 2 వ ఎడిషన్ టార్చ్ ర్యాలీ




**మెండోరా: జనవరి/17 (ప్రజా జ్యోతి)**
శనివారం మెండోరా మండలంలో సీఎం కప్ 2 వ ఎడిషన్ టార్చ్ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. మెండోరా గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ టార్చ్ ర్యాలీ, ఎంపీడీవో కార్యాలయం వరకు కొనసాగింది. ఇందులో భాగంగా క్రీడాకారులు, యువత, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడాస్ఫూర్తిని చాటారు. ఈ సందర్భంగా మాట్లాడిన అధికారులు, సీఎం కప్ ద్వారా యువతలో క్రీడలపై ఆసక్తి పెంపొందించడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ అలవర్చుకోవడం లక్ష్యమని తెలిపారు. టార్చ్ ర్యాలీతో మండల వ్యాప్తంగా క్రీడా సంబర వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రమోద్ కుమార్, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు,ఎంపీడీవో లక్ష్మణ్, ఎంపీవో భరత్, ఎంఈఓ శ్రీనివాస్, ఎస్ఐ సుహాసిని, సెక్రటరీ రాజ్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సర్పంచ్

**మెండోర,జనవరి/17 (ప్రజా జ్యోతి)**
మెండోరా మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం మధ్యాహ్న భోజన పథకాన్ని గ్రామ సర్పంచ్ బుట్టడి ప్రమోద్ కుమార్ పరిశీలించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటగది పరిశుభ్రత ,విద్యార్థులకు అందుతున్న ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు పోషక ఆహారం సక్రమంగా అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారాన్ని చక్కగా అందిస్తున్నందుకు మధ్యాహ్న భోజన సిబ్బందిని అభినందించి ప్రతిరోజు అదే విధంగా నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ రాజ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

